# శానిటేషన్ సిబ్బందికి వేతనాలు చెల్లించండి

**- ఆర్డిఓ కార్యాలయం వద్ద ఆందోళనలో కార్మికులు.. వినతిపత్రం సమర్పణ**



ర్యాలీ నిర్వహిస్తున్న వర్కర్స్

ధర్మవరం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



ఆర్డిఓకు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

ప్రభుత్వ పాఠశాలలో పని చేస్తున్న శానిటేషన్ వర్కర్లకు పెండింగ్‌లో ఉన్న 6 నెలల వేతనాలు వెంటనే మంజూరు చేయాలని సిఐటియు ఆఫీస్ నుంచి ర్యాలీతో వెళ్లి ఆర్డిఓ ఆఫీస్ వద్ద ధర్నా నిర్వహించడంతోపాటు ఆర్డిఓకి వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు జెవి.రమణ మాట్లాడుతూ.. ధర్మవరం డివిజన్ పరిధిలోని ప్రభుత్వ పాఠశాలలో స్వచ్ఛభారత్ కార్మికులుగా పని చేస్తున్న వారికి ఆరు నెలలుగా వేతనాలు రాకపోవడంతో వారు అనేక రకాల ఇబ్బందులకు గురి అవుతున్నారని, కుటుంబ పోషణ భారంగా మారిందని, అతి తక్కువ వేతనాలతో కుటుంబాలు గడవడం చాలా ఇబ్బందికరంగా మారిందని వాపోయారు. కనీస వేతనాలు అమలు చేయాలని పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం ఏర్పాటు చేయాలని విద్యార్థులు సంఖ్య ఎక్కువగా ఉన్న చోట అదనపు వర్కర్లను నియమించాలని వారు కోరారు. అనంతరం ఆర్డిఓకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐ లక్ష్మీదేవి అధ్యక్షురాలు, కె.నాగవేణి, కార్యదర్శి శ్రీలక్ష్మి కోశాధికారి, కమిటీ నాయకురాలు రమణమ్మ, అంజనమ్మ, వరలక్ష్మి, మంగమ్మ, సుబ్బరత్నమ్మ, పరియాన తదితరులు పాల్గొన్నారు.

# క్రీడా సామాగ్రి కోసం రూ.5వేలు విరాళం అందజేసిన పూర్వపు విద్యార్థి

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మండల కేంద్రానికి చెందిన చెన్న కేశవ గౌడ్ కుమారుడు యశ్వంత్‌గౌడ్ బర్త్‌డే సందర్భంగా పాఠశాల క్రీడా సామాగ్రి కోసం సోమవారం రూ.5000విరాళం ప్రధానోపాధ్యాయురాలికి అందజేశ్యారు. తాను చదివిన పాఠశాల విద్యార్థుల క్రీడాభివృద్ధి కోసం ఏదో ఒక విధంగా ఉపయోగపడాలన్న ఉద్దేశ్యంతో, యశ్వంత్‌గౌడ్ బర్త్‌డే సందర్భంగా క్రీడా సామాగ్రి క ఒనుగోలు కోసం విరాళం అందజేయడం జరిగిందని యశ్వంత్‌గౌడ్ తెలిపారు.

# మండల స్థాయి క్రీడా పోటీలలో గెలుపొందిన వారికి మెమొంటోలు అందజేత

చెన్నేకొత్తపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



గెలుపొందిన వారికి మెమెంటోలు అందజేస్తున్న దృశ్యం

మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహించిన మండల స్థాయి క్రీడాపోటీలలో పాల్గొని గెలుపొందిన విద్యార్థినీ విద్యార్థులకు సోమవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో ప్రదానోపాధ్యాయురాలు చేతుల మీదుగా విజేతలకు మెమెంటోలు అందజేశారు. మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో ఈ నెల 19, 20 తేదీలలో మండల స్థాయిలో నిర్వహించిన అండర్-14 అండర్-17 విద్యార్థినీ, విద్యార్థులకు మండల స్థాయి క్రీడా పోటీలను నిర్వహించారు. పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు సోమవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణంలో విజేతలకు మెమెంటోలు అందజేశారు. ఈ పోటీలలో ప్రతిభ కనబర్చిన విద్యార్థులను నియోజకవర్గ స్థాయిలో జరిగే పోటీలకు పంపడం జరుగుతుందని పిడి నల్లప్ప తెలిపారు.

# కృషి విజ్ఞాన ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

**కృషి విజ్ఞాన కేంద్రం సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మీ ఎంపికి విన్నపం**

పెనుకొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త:



వినతిపత్రం సమర్పిస్తున్న దృశ్యం

నంద్యాల జిల్లాలోని బనగానపల్లి కృషి విజ్ఞాన కేంద్రంలోని సమస్యలను పరిష్కరించాలని కృషి విజ్ఞాన కేంద్రంలోని సీనియర్ సైంటిస్ట్ ధనలక్ష్మీ హిందూపురం పార్లమెంటు సభ్యులు మరియు కేంద్ర, వ్యవసాయ శాఖ స్టాండింగ్ కమిటి సభ్యులు బికే.పార్థసారథికి విన్నవించారు. సోమవారం ఆమె పట్టణంలోని పార్లమెంటు సభ్యుల కార్యాలయంలో పార్థసారథిని కలిసి వినతిపత్రం సమర్పించారు. తదనంతరం ఆమె ఎంపిని సన్మానించారు.

# 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**-వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు పద్మజ**

ఉరవకొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఉరవకొండ ఏడీఏ పద్మజ

ఈనెల 24వ తేదీ నుండి డిసెంబర్ 31 వరకు ఉరవకొండ, వజ్రకరూరు, గుంతకల్లు, విడపనకల్లు మండలాల్లో జరిగే 'పొలం పిలుస్తోంది' కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వ్యవసాయశాఖ ఉరవకొండ సహాయ సంచాలకులు పద్మజ పిలుపునిచ్చారు. సోమవారం ఏడీఏ విలేఖరులతో మాట్లాడుతూ ఆయా మండలాలలోని అన్ని గ్రామాల్లో ప్రతి నెలలో వారంలో రెండు రోజులు చొప్పున రోజుకు రెండు గ్రామాల్లో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించి వ్యవసాయ అనుబంధ శాఖల అధికారులు రైతులు, పాడి రైతుల సమస్యలు తెలుసుకొని అధిక దిగుబడులు సాధించడానికి అవసరైన సలహాలు, సూచనలను తెలియజేయడం జరుగుతుందన్నారు. రాష్ట్రంలో పాడి, పంటలను అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ఈ కార్యక్రమం నిర్వహిస్తోందని రైతులు అందరూ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు.

# 25, 26 తేదీల్లో నియోజకవర్గ స్కూల్ గేమ్స్ పోటీలు, ఎంపికలు

**-మండల విద్యాధికారులు ఈశ్వరప్ప, రమాదేవి**

ఉరవకొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ఈనెల 25, 26 తేదీల్లో ఉరవకొండ పట్టణంలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాల క్రీడా మైదానంలో నియోజకవర్గస్థాయి ఏపీ స్కూల్ గేమ్స్ పోటీలు, ఎంపికలు జరుగుతాయని మండల విద్యాధికారులు ఈశ్వరప్ప, రమాదేవి, ఆర్గనైజర్లు, ఫిజికల్ డైరెక్టర్లు మారుతీప్రసాద్, రాజేష్ తెలిపారు. సోమవారం ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేశారు. అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికలకు యోగ, చెస్, షటిల్ బాట్మింటన్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు నిర్వహించి నియోజకవర్గ జట్లను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. పోటీల్లో భాగంగా 25న అండర్-14, 17 విభాగాల్లో బాలబాలికలకు అథ్లెటిక్స్ విభాగాలు షటిల్ బాట్మింటన్, యోగ, చెస్ పోటీలు, ఎంపికలు జరుగుతాయన్నారు. 26న ఉదయం 10 గంటల నుండి ఖోఖో, కబడ్డీ, వాలీబాల్ పోటీలు జరుగుతాయని ఎంపికలకు హాజరయ్యే క్రీడాకారులకు తాగునీరు, భోజన వసతి కల్పించడం జరుగుతుందని వివరించారు.

# పొలం పిలుస్తోంది కార్యక్రమానికి ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డికు ఆహ్వానం

**- ఏవోకు పలు సూచనలు చేసిన ఎమ్మెల్సీ**

ఉరవకొండ, సెప్టెంబర్ 2 ప్రభాతవార్త



ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ చైర్మెన్ వై.శివరామిరెడ్డికు పొలం పిలుస్తోంది కార్యక్రమ షెడ్యుల్ అందించి ఆహ్వానిస్తున్న ఏవో

రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం నుండి చేపట్టిన పొలం పిలుస్తోంది కార్యక్రమానికి హాజరుకావాలని కోరుతూ ఉరవకొండ నియోజకవర్గంలోని వివిధ మండలాల వ్యవసాయాధికారులు సోమవారం ఎమ్మెల్సీ, శాసన మండలి ప్రివిలేజ్ కమిటీ ఛైర్మెన్ వై.శివరామిరెడ్డిను ఆహ్వానిం చారు. వజ్రకరూరు మండలం లోని కొనకొండ్ల గ్రామంలోని ఎమ్మెల్సీ ఇంటికి వెళ్లిన అధికారులు ఆయనకు కార్య క్రమ షెడ్యూల్ అందజేశారు. గ్రామాల్లో నిర్వహించే పొలం పిలుస్తోంది కార్యక్రమంలో వ్యవసాయంతో పాటు పశుసంవర్ధకశాఖ, హార్టికల్చర్, ఫిషరీస్ అధికారులతోపటు వ్యవసాయ విశ్వవిద్యాలయాల్లో పనిచేస్తున్న శాస్త్రవేత్తలు, పంట కొనగోలుదారులు పాల్గొంటారని అధికారులు ఎమ్మెల్సీకు వివరించారు. పంటల సాగు విస్తీర్ణం పెంపు, రైతుల సందేహాల నివృత్తి తదితర అంశాలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ వై.శివరామిరెడ్డి మాట్లాడుతూ ఈ- క్రాప్ బుకింగ్ 100శాతం పూర్తీ చేయాలని, నేలయొక్క రకాలను బట్టి ఏ పంటలు వేస్తే దిగుబడి ఎక్కువగా వస్తోందో, వర్షపాతానికి అనుగుణంగా పంటలు వేసుకోవడంపైన రైతులకు అవగాహన కల్పించాలన్నారు. అదేవిధంగా పాడి రైతులకు మెలుకువలు తెలియజేయాలని సూచించారు.

# బీమా ప్రకటించి అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం అందించాలి

**- తహశీల్దార్‌కు విన్నవించిన ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం**

ఉరవకొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు వినతిపత్రం అందిస్తున్న ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు

2023 ఖరీఫ్, రబీ బీమా ప్రకటించి, అన్నదాత సుఖీభవ పెట్టుబడి సాయం 20వేల రూపాయలను వెంటనే ఇవ్వాలని, వ్యవసాయ పంపు సెట్లకు స్మార్ట్ మీటర్లు బిగించ వద్దని కోరుతూ పట్టణంలోని మండల తహశీల్దార్ కార్యాలయంలో ఆం ధ్రప్రదేశ్ రైతు సంఘం నాయకులు మండల తహశీల్దార్ ఎస్.మహబూబ్‌బాషాకు విన్నవించారు. ఈ సందర్భంగా నాయకులు ఎన్.మధుసూదన్, ఎ.రంగారెడ్డి, బి.జ్ఞానమూర్తి మాట్లాడుతూ సకాలంలో వర్షాలు కురవక అతివృష్టి, అనావృష్టివల్ల రైతులు సాగుచేసిన వేరుశెనగ, పప్పుశెనగ, మిరప, పత్తి, ఆముదం, జొన్న, కొర్ర, మొక్కజొన్న, సజ్జ, పొద్దుతిరుగుడు, మినుములు, పెసులు, అలసందులు, సోయాబీన్, ఉద్దులు, ఉలవలు, తెల్ల కుసుమ, పండ్ల తోటలు, ఇతర అనేక పంటలు పూర్తీగా నష్టపోయారన్నారు. పెట్టిన పెట్టుబడులు కూడా రాకపోవడంతో చేసిన అప్పులు ఎలా కట్టాలో తెలియక దిక్కుతోచని పరిస్థితుల్లో అన్నదాతలు ఉన్నారన్నారు. 2023 ఖరీఫ్‌లో 28 మండలాలను, రబీలో 14 మండలాలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కరువు మండలాలుగా ప్రకటించాయని కేంద్ర కరువు బృందం జిల్లాలో పర్యటించినా కరువు నివారణకు ప్రత్యేకంగా నిధులు కేటాయింపు జరుగలేదన్నారు. రైతులను ఆదుకోవడానికి బీమా ప్రకటించి రైతుల ఖాతాలకు జమ చేయాలని కోరారు. ఖరీఫ్ సీజన్ ప్రారంభమై 33 నెలలు గడిచిపోయిందని వ్యవసాయానికి పెట్టుబడుల కొరకు బ్యాంకులు, ఇరత ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల చుట్టూ రైతులు, కౌలు రైతులు తిరగాల్సి వస్తోందన్నారు. ఈ పరిస్థితుల్లో ప్రభుత్వం ప్రకటించిన అన్నదాత సుఖీభవ 20వేల రూపాయల పెట్టుబడి సాయం రైతులు ఉపయోగపడుతుందని తక్షణమే ఖాతాల్లో జమ చేయాలన్నారు. బీజేపీ ప్రభుత్వం ఒత్తిడితో గత ప్రభుత్వం వ్యవసాయ మోటార్లను బిగించేందుకు జీవో నంబర్ 22 తెచ్చిందని జిల్లా మీటర్లు పెటేందుకు అధికారులు చేసిన ప్రయత్నాలను రైతులు తిప్పి కొట్టారన్నారు. మీటర్ల బిగింపు విధానాన్ని పూర్తీగా నిలిపివేయాలన్నారు. జిల్లాలోని సాగునీటి ప్రాజెక్టులకు నిధులు కేటాయించి ప్రతి ఎకరాకు సాగునీరు ఇవ్వాలని, 2 లక్షల రూపాయల వరకు రైతుల రుణాలు రద్దు చేయాలని, వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెట్టరాదని, జీఓ 22 రద్దు చేయాలని, ప్రభుత్వమే టమోటా మార్కెట్ ఏర్పాటు చేసి రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని, భూ యజమాని సంతకంతో నిమిత్తం లేకుండా వాస్తవ సాగుదారులైన కౌలు రైతులకు గుర్తింపు కార్డులు ఇచ్చి సంక్షేమ పథకాలు అమలు చేయాలని, అన్ని రకాల ఎరువులు, పురుగుల మందులు రైతు సేవా కేంద్రాలు, సహకార సంఘాల ద్వారా రైతులకు రాయితీతో అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మురళి, రామాంజినేయులు నాయక్, హనుమంతరాయుడు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టుల భర్తీకు నోటిఫికేషన్

**-ఉరవకొండ సీడీపీఓ, ఇంచార్జ్ పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి**

ఉరవకొండ, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాడుతున్న ఐసీడీఎస్ సీడీపీఓ, ఇంచార్జ్ పీడీ డా॥బి.ఎన్.శ్రీదేవి

మహిళా మరియు శిశు అభివృద్ధి సంస్థ ఉరవకొండ ప్రాజెక్టు పరిధిలో 12 అంగన్‌వాడీ కార్యకర్తలు, మినీ అంగన్‌వాడీ కార్యకర్తలు, సహాయకుల పోస్టుల భర్తీకు ప్రభుత్వం నోటిఫికేషన్ జారీ చేసిందని సీడీపీఓ డా॥.బి.ఎన్.శ్రీదేవి తెలిపారు. కూడేరు మండలం గొట్కూరులో మినీ అంగన్‌వాడీ కార్యకర్త (ఎస్‌సీ), విడపనకల్లు మండలం హావళిగి-6లో సహాయకురాలు (అంగవైకల్యం), గడేకల్లు-4లో సహాయకురాలు (ఓసీ), ఉరవకొండ మండలం ఉరవకొండ-1లో సహాయకురాలు (బీసీ-సీ), బెలుగుప్ప మండలం ఎలగలవంకలో సహాయకురాలు (బీసీ-డీ), ఉరవకొండ-12లో సహాయకురాలు (బీసీ-ఈ), ఉరవకొండ-2లో సహాయకురాలు (బీసీ-ఏ), కూడేరు మండలం చోళసముద్రం-1లో సహాయకురాలు (ఓసీ), కలగళ్ల-1లో సహాయకురాలు (ఎస్సీ), విడపనకల్లు-6లో సహాయకురాలు (ఓసీ), పొలికి-3లో సహాయకురాలు (బీసీ-బీ), ఉదిరిపికొండ తండాలో సహాయకురాలు (ఎస్టీ)కు రిజర్వు చేయడం జరిగిందన్నారు. అర్హత కల్గిన వారు ఈనెల 25వ తేదీ నుండి అక్టోబర్ 1లోపు విద్యార్హత, ఇరత్రా ధ్రువపత్రాలతో దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు.

# 31లక్షలతో అభివృద్ధి పనులు ప్రారంభం

సోమందేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

మండల వ్యాప్తంగా 1 కోటి 72 లక్షలు మంజూరు అయిన విషయం తెలిసిందే. అయితే శనివారం పలు అభివృద్ధి పనులకు శంఖుస్థాపన చేశారు మంత్రి సవిత. ఈ సందర్భంగా సోమందేపల్లి మండల కేంద్రంలోని బాలికల బిసి హాస్టల్‌కు 31 లక్షలు మంజూరయ్యాయి. ఈ హాస్టల్‌కు కాంపౌండ్ వాల్ పనులు ప్రారంభమయ్యాయి. కాంట్రాక్ట్ డివి ఆంజినేయులు, సోమవారం దగ్గరుండి కాంపౌండ్ వాల్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో తేదేపా నాయకులు మండ్లి హనుమంతు, పందిపర్తి శ్రీనివాసరెడ్డిలు పాల్గొన్నారు.

# పునర్ ప్రారంభం కానున్న ఆర్టిసి బస్టాండ్

సోమందేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



మాట్లాడుతున్న ఆర్ఎం మధుసూధన్

మండల కేంద్రంలో ఉన్న ఆర్టిసి బస్టాండ్‌కు నూతన శోభతో నా ప్రారంభానికి నోచుకుంది. సోమవారం స్వచ్ఛస్థవంలో భాగంగా చాలా సంవత్సరాల నుంచి నిరుపయోగంగా ఉన్న ఆర్టిసి బస్టాండ్ ఆవరణమంతా పూర్తిస్థాయిలో జెసిబిలతో క్లీన్‌చేసి త్వరలోనే పునరుద్దరణ చేస్తామని ఆర్ఎం మధుసూధన్, డియం రామసుబ్బయ్య ఆదేశాలతో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ భాస్కర్ స్వామి, ఈ బస్టాండ్‌ను పునర్ నిర్మాణ పనులు చేపట్టారు. 2003లో అప్పటి మంత్రి పరిటాల రవీంద్ర ఈ బస్టాండ్‌ను ప్రారంభించారు. ఐతే ఇది నేటికీ ప్రయాణికులకు అందుబాటులో రాలేదు. ముఖ్యంగా సోమందేపల్లి మండల కేంద్రంలో పెద్దమ్మగుడి వద్దే ప్రజలు తమ ప్రయాణాలు మొదలు పెడుతున్నారు. అయితే ఆర్టిసి వారు ఎన్నో సార్లు ఈ బస్టాండ్‌ను వాడుకలోకి తెచ్చి ప్రజలు మొగ్గ చూపలేదు. ఈ సారి ఖచ్చితంగా ప్రతి బస్సు ఈ బస్టాండ్‌లోనే ఆగుతుందని, ప్రతి ప్రయాణికులు ఈ బస్టాండ్ నుంచి తమ ప్రయాణం మొదలు పెట్టాలని ఇక మీదట ఈ బస్టాండ్ ప్రజలకు, ప్రయాణికులకు అందుబాటులో ఉంటుందని ట్రాఫిక్ ఇన్స్‌పెక్టర్ భాస్కర్ స్వామి తెలిపారు.

# తొమ్మిది లక్షల విలువైన టపాసులు స్వాధీనం..

సోమందేపల్లి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



స్వాధీనం చేసుకున్న టపాసులను వ్యక్తిని చూపుతున్న పోలీసులు

మండల కేంద్రంలో అక్రమంగా బాణసంచా నిలువ చేసుకొని అమ్మకాలు జరువుతున్న ఇద్దరిని సోమవారం ఎస్సై రమేష్ బాబు సిబ్బందితో వెళ్లి అరెస్టు చేశారు. పై అధికారుల సమాచారం మేరకు వినోద్ రవి అనరే ఇద్దరు వ్యక్తుల నుంచి దాదాపు తొమ్మిది లక్షల రూపాయలు విలువ కలిగిన బాణాసంచాను సీజ్ చేశారు. వారి ఇరువురిపై కేసును నమోదు చేసినట్లు తెలిపారు. ఇకపై ఎవరైనా అక్రమంగా బాణసంచా నిల్వ ఉంచినా అమ్మినా వారిపై కేసును నమోదు చేసి జైలుకు పంపుతామని ఎస్ఐ హెచ్చరించారు.

# మెడికల్ సీటు సాధించిన వ్యక్తికి వైఎస్.జనార్ధన్‌రెడ్డి ఆర్థిక సాయం

మడకశిర సెప్టంబర్ 23 ప్రభాతవార్త;





ఫోన్‌పే ద్వారా ఆర్థిక సాయం అందించిన జనార్ధన్‌రెడ్డి మోహన్‌కు ఆర్థికసాయం అందిస్తున్న దృశ్యం

మండల పరిధిలోని వైబి.హళ్ళి గ్రామానికి చెందిన కొండప్ప కుమారుడు కె.మోహన్ మెడిసిన్‌లో ర్యాంకు సాధించి కర్నూలు ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సీటు సంపాదించి ఫీజు కట్టలేని పరిస్థితుల్లో బుళ్లసముద్రం ప్రధానోపాధ్యాయులు కె.విశ్వనాథ్ స్వామిని సంప్రదించగా అతను దుబాయ్‌లో ఉన్న వైబి.హళ్ళి వైఎస్.జనార్ధన్‌రెడ్డిని సంప్రదించగా వైఎస్.జనార్ధన్‌రెడ్డి వెంటనే స్పందించి అతనికి ఫీజు చెల్లిస్తామని తెలిపి ఫోన్‌పే ద్వారా రూపాయలు 25000లు అందించారు. మడకశిర నియోజకవర్గ ఎమ్మెల్యే ఎంఎస్.రాజు కూడా అతనికి స్టడీ మెటీరియల్‌ను అందిస్తామని హామి ఇచ్చినట్లు వ్యక్తిగత సహాయకులు తెలియజేశారు. తనకు సహాయం చేస్తానన్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజుకు సహాయం చేసిన వైఎస్.జనార్ధన్‌రెడ్డికు మోహన్ కృతజ్ఞతలు తెలియజేశాడు.

# రైతులకు సబ్సిడీ ఉలవలు పంపిణీ

మడకశిర సెప్టంబర్ 23 ప్రభాతవార్త;



రైతులకు ఉలవలు పంపిణీ చేస్తున్న సర్పంచ్ నాగరాజు

మడకశిర శాసనసభ్యులు ఎంఎస్.రాజు, మాజీ శాసనమండలి సభ్యులు గుండుమల తిప్పేస్వామి ఆదేశాలమేరకు మండలపరిధిలోని కల్లుమర్రి గ్రామంలో రైతులకు సబ్సిడి ఉలవలు సర్పంచ్ నాగరాజు చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నారాయణగౌడ్, ఆర్ఎస్‌కె.విజయ్‌కుమార్, నరసేగౌడ్, వీరక్యాతప్ప, రామలింగప్ప, మారుతిరెడ్డి, వెంకటరమణప్ప, మధుసూదన్‌గౌడు మరియు రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# 20వవార్డులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం

గుంతకల్లు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తున్న దృశ్యం

పట్టణంలోని 20వవార్డులో ఆవార్డు కౌన్సిలర్, బిసి సెల్ రాష్ట్ర అధికారప్రతినిధి పవన్‌కుమార్‌గౌడ్ ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో నెరవేర్చిన హామీలు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేసి ఇంటి గోడలకు స్టిక్కర్లను అతికించారు. ఈ కార్యక్రమంలో నాయకులు అనిల్‌కుమార్‌గౌడ్, పామిడి నజీర్, రఘువీర్, సచివాలయం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# విద్యాప్రమాణాలు పెంచుకుంటేనే విద్యార్థులకు బంగారు బాటలు

**-గిరిజన వసతి గృహాన్ని తనిఖీ చేసిన రాష్ట్ర ఎస్‌సి కమీషన్ మెంబర్ వడిత్యశంకర్‌నాయక్**

గోరంట్ల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త




విద్యార్థులతో మాట్లాడుతున్న రాష్ట్ర కమీషన్ మెంబర్

పట్టణంలోని గిరిజన గురుకుల సంక్షేమ హాస్టల్‌ను రాష్ట్ర ఎస్‌సి కమీషన్ మెంబర్ వడిత్యశంకర్ నాయక్ సోమవారం ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, విద్యార్థుల నేతృత్వంలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. జిల్లా పర్యటనలో భాగంగా ఆయన పాఠశాలను సందర్శిస్తూ 10వ తరగతి విద్యార్థులతో మాట్లాడుతూ విద్యాబోధన వారి మౌళిక సదుపాయాల గురించి ఆరా తీశారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు. విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన మినరల్ వాటర్‌ప్లాంట్, మరుగుదొడ్లు, నీటి వసతి, వంటగది, భోజన మెనూను ఆయన పరిశీలించారు. ఈ కార్యక్రమంలో మోహన్‌రావు, సోమ్లానాయక్, హనుమంతనాయక్, మండల ఎంఇఒ గోపాల్, ప్రిన్సిపాల్ విజయ్‌కుమార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ సోమశేఖర్‌రెడ్డి, సివిల్ సప్లైస్ డిప్యూటి తహశీల్దార్ శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

# వానవోలులో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో టిడిపి, జనసేన నేతలు

గోరంట్ల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



గ్రామంలో ప్రచారం నిర్వహిస్తున్న కూటమి నాయకులు

మండలంలోని వానవోలు గ్రామంలో సోమవారం తెలుగుదేశం, జనసేన పార్టీల నాయకుల ఆధ్వర్యంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జనసేన మండల అధ్యక్షులు సంతోష్‌కుమార్, టిడిపి నాయకులు పొప్పురి ఆదినారాయణ, ధనంజయ, నెంబర్ నారాయణ, కొటోళ్ల వేణుగోపాల్, కలిందర్‌నాయుడు, తదితరుల ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా గ్రామంలో ఇంటింటికి తిరుగుతూ ప్రభుత్వం ముద్రించిన కరపత్రాలను పంచుతూ సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ ప్రచారం నిర్వహించారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పరిపాలనలో సంక్షేమ పథకాలు ప్రజలకు వంద శాతం అందుతున్నాయని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి, జనసేన పార్టీల నాయకులు పాల్గొన్నారు.

# పీస్‌వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో ఉచిత కంటివైద్యశిబిరం

గోరంట్ల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహిస్తున్న దృశ్యం

గోరంట్ల మేజర్ పంచాయతీ ఎస్‌సి కాలనీలోని ప్రాథమిక పాఠశాలలో సోమవారం పీస్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో అరోమా హెల్త్ కేర్ వారి సహకారంతో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో విద్యార్థులకు వారి తల్లిదండ్రులకు కాలనీవాసులకు ఉచిత కంటి పరీక్షలు నిర్వహించి వారికి కావాల్సిన మందులు అందచేశారు. పాఠశాలలోని 30 మంది విద్యార్థులకు, 50మంది ఎస్‌సికాలనీవాసులకు కంటిపరీక్షలు నిర్వహించారు. పుట్టపర్తిలోని అల్ట్రా విజన్ ఐ కేర్ ఆసుపత్రికి ఆపరేషన్లకు అవసరమైన వారిని రెఫర్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి పుట్టపర్తి డాక్టర్ బొగ్గు సురేష్, కంటి వైద్యనిపుణులు సుధాకర్, సాయిమోహన్, స్రవంతి, దేవరాజ్, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సి.వెంకటేష్, ఉపాధ్యాయులు కృష్ణకుమారి, పాఠశాల కమిటీ ఛైర్మన్ రామాంజి, పాఠశాల మాజీ విద్యాకమిటీ ఛైర్మన్ సరస్వతి, ఇతర సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో మహిళ మృతి

గోరంట్ల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



మృతి చెందిన మహిళ

పట్టణంలోని ప్రధాన రహదారి గంగంపల్లి క్రాస్‌లో లారీ - ద్విచక్రవాహనం ఢీ కొన్న సంఘటనలో మేజర్ పంచాయతీ కార్యాలయం పారిశుద్ధ్య సిబ్బంది మల్లికార్జున భార్య వేదవతి (45) అక్కడికక్కడే మృది చెందింది. బాధిత కుటుంబీకులు తమ సమీప బంధువులు మృతి చెందిన నేపథ్యంలో అంత్యక్రియలకు హాజరయ్యేందుకు ద్విచక్రవాహనంపై భార్యాభర్తలు మల్లికార్జున, వేదవతి వెళుతుండగా మలుపు వద్ద లారీ ఎదురుగా రావడంతో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ సంఘటనలో వేదవతి అక్కడికక్కడే మృతి చెందింది. విషయం తెలుసుకున్న కుటుంబసభ్యులు తోటి పంచాయతీ పారిశుద్ధ్య కార్మికులు, సిబ్బంది హుటావుటిన అక్కడికి చేరుకుని కన్నీటి పర్యంతమయ్యారు. సంఘటనా స్థలాన్ని సిఐ శేఖర్ పరిశీలించి వివరాలు నమోదు చేసుకున్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం పెనుగొండ ప్రభుత్వాసుపత్రికి తరలించి జరిగిన సంఘటనపై కేసు నమోదు చేశారు.

# పట్టాల కోసం మరమగ్గాల కార్మికుల ధర్నా

గోరంట్ల, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త



కార్యాలయం ముందు బైటాయించిన కార్మికులు

మండలంలో పవర్‌లూమ్స్ కార్మికులు ఎన్నోమార్లు ఇళ్ల స్థలాల కోసం పోరాటాలు చేస్తున్నా పట్టించుకునే నాథుడే కరువయ్యాడని కార్మికులతో కమ్యూనిస్టు పార్టీ నాయకులు పట్టణంలోని తహశీల్దార్ కార్యాలయం వద్ద సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా కార్యాలయం ముందు కార్మికులు బైటాయించి నిరసన వ్యక్తం చేస్తూ డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని రెవెన్యూ అధికారులకు అందచేశారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిస్టుపార్టీ నాయకులు శ్రీరాములు, మహిళానేతలు జయ, లక్ష్మమ్మ, కళావతి, సుకన్య, గీత, సుశీలమ్మ, చాంద్‌బాష, కార్మిక సంఘం అధ్యక్షులు రామకృష్ణ, కార్యదర్శి వెంకటేశం, సభ్యులు బాబు, మహేష్, శంకర్, మనోహర్, సురేష్, బాబు, శేషాద్రి, మేస్త్రీ శ్రీనివాసులు, శివశంకర్, తదితరులు పాల్గొన్నారు.

05ATP23_05ATP23.qxd 24-09-2024 AM 12:11 Page 1



# ఎంఈఓపై డిఈఓకు ఫిర్యాదు

అనంతపురం న్యూటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

పామిడి ఎంఈఓ-1 జయనాయక్‌పై సోమవారం ఉపాధ్యాయ సంఘాల నాయకులు డిఇఓ బి.వరలక్ష్మిని కలిసి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. ఎంఈఓ-1 గత ఏడు ఏళ్లుగా పని చేస్తున్నారని, అప్పటి నుంచి వివిధ రకాల వ్యక్తిగత సామూహిక సమస్యలను సృష్టిస్తూ, టీచర్ల ఆత్మగౌరవం దెబ్బతినేలా, కనీసం గౌరవం కూడా లేకుండా మహిళ టీచర్లను, సీనియర్ టీచర్లను మానసిక వేదనకు గురి చేస్తున్నట్లు అన్ని సంఘాలు టీచర్లు తమ దృష్టికి తీసుకురావడం జరిగిందన్నారు. పని సర్దుబాటు విషయంలో తలెత్తిన అనేక సమస్యలను పరిష్కరించకుండానే కొనసాంచడానికి ప్రయత్నించినప్పుడు, సంఘ బాధ్యులుగా మహిళ టీచర్లు కన్నీరు మున్నీరు విలపిస్తూ, ప్రాతినిథ్యం చేయగా వాటిని ప్రజాస్వామ్య బద్దంగా, సిఎస్ఈ జారీ చేసిన నిబంధనలు మేరకు లిస్టును సవరించాలని, ఎంతో మర్యాద పూర్వకంగా విన్నవించుకున్నప్పటికీ, ఆ అభ్యర్థనను పెడచెవిన పెట్టి, తన ఇష్టారాజ్యంగా పూర్తి చేశారన్నారు. ఈ విషయాన్ని ప్రశ్నించిన ఉపాధ్యాయ సంఘాల నాయకులపై ఉన్నతాధికారులకు లేనిపోని అసంబద్ద విషయాలను చేరవేసి చర్చలకు ఉపక్రమించడం జరిగిందన్నారు. కావున దయ చేసి వాస్తవ పరిస్థితులను విచారించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏపిటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శిలు రాయల్ వెంకటేష్, సిరాజుద్దీన్ యుటిఎఫ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శిలు లింగ మయ్య, గోవిందరాజులు, బిఈడి అసోషియేషన్ జిల్లా నాయకులు లింగ మూర్తి, డిటిఎఫ్ నాయకులు జార్జ్, పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

**ఎంఈఓ ఫిర్యాదు చేసినందుకే :** పామిడి ఎంఈఓ-1 జయనాయక్ తన మండలంలో పని చేస్తున్న ఇద్దరు టీచర్లు వెంకటరమణ, సతీష్‌కుమార్ తనను గత కొంతకాలంగా మానసికంగా వేదింపులకు గురి చేస్తున్నారని, తన విధుల్లో జోక్యం చేసుకుంటూ, విధులకు ఆటంకం కలిగిస్తున్నారని, తనకు జీరో నాలెడ్జ్ అని అవమాన పరుస్తూ సోషల్ మీడియాలో అసత్య ప్రచారాలు చేశారని, ఆయన గత నెల 23న ఆర్జెడి, డిఈఓకు రాత పూర్వకంగా ఫిర్యాదు చేయడం జరిగింది. ఇందుకు ఆర్జెడి స్పందించి డిఇఓను విచారణకు ఆదేశించారు. ఆ ఇద్దరు టీచర్లు తమ తప్పులను కప్పిపుచ్చుకోవడానికి తనపై అసత్య ఆరోపణలతో డిఈఓకు ఫిర్యాదు చేశారని, ఎంఈఓ-1 జయనాయక్ తెలిపారు. ఇందులో టీచర్ల తప్పు చేశారా..? ఎంఈఓ-1 తప్పు చేశారా..? అన్నది డిఈఓ విచారణలో బయటపడనుంది.

## ఏపిడిసిఎల్ డిఇఇగా ఎస్.రామకృష్ణ బాధ్యతల స్వీకరణ

అనంతపురం కలెక్టరేట్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

అనంతపురం జిల్లా ట్రాన్స్‌కో కార్యాలయంలో ఏపిడిసిఎల్ డిఇఇగా ఎస్.రామకృష్ణ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. అనంతరం ఎస్‌సి సంపత్‌ను కలిసి కృతజ్ఞతలు తెలియచేశారు. అనంతరం ఆయన కార్యాలయంలో ట్రాన్స్‌కో కార్యాలయం సిబ్బంది ఆయనకు పుష్పగుచ్చాలు అందచేసి అభినందనలు తెలియచేశారు. ప్రతి పనిలో మీకు చేయూతనిచ్చే విధంగా పూర్తిగా పనిచేస్తామని వారు తెలియచేశారు.

## ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదికకు వచ్చిన పిటీషన్లను జవాబుదారీగా పరిష్కరించండి - జిల్లా ఎస్పీ పి.జగదీష్



పిటీషనర్ల నుంచి పిటీషన్లను స్వీకరిస్తున్న ఎస్పీ

అనంతపురం, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త ప్రతినిధి

.ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పిఆర్‌జిఎస్)కు వచ్చిన పిటీషన్లను జవాబుదారీగా పరిష్కారం చూపాలని జిల్లా ఎస్పీ పి.జగదీష్ ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో 23న నిర్వహించిన ప్రజా ఫజర్యాదుల పరిష్కార వేదికకు ప్రజల నుంచి 138 ఫిర్యాదులు వచ్చాయి. జిల్లా ఎస్పీ ప్రజల నుంచి పిటీషన్లను స్వీకరించారు. ప్రజల సమస్యలను త్వరితగతిన నాణ్యతగా పరిష్కారం చూపాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పితోపాటు అనదపు ఎస్పీ డివి.రమణమూర్తి ప్రజల నుంచి పిటీషన్లు స్వీకరించారు.

## ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్

గాండ్లపెంట, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

సత్యసాయి జిల్లా కదిరి నియోజకవర్గంలోని గాండ్లపెంట మండలం కురు మామిడి పంచాయితీ రెక్క మాను గ్రామంలో 4వ రోజు ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమంలో ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఇంటింటికీ వెళ్లి కూటమి ప్రభుత్వం సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించారు. అనంతరం స్థానిక ప్రజలతో ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని గత ప్రభుత్వానికి ఈ ప్రభుత్వం లో అమలు అవుతున్న సంక్షేమ పథకాలు పాలన వ్యవహార తీరు మధ్య తేడాను వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక టిడిపి, జనసేన, బిజెపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

**అంగన్‌వాడీ కేంద్రంలో బాలామృతం పంపిణీ :** గాండ్లపెంట మండలం రెక్కమాను గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో చంటి పిల్లల తల్లులకు చిరుధాన్యాలతో కూడిన పోషక ఆహార పాకెట్లు బాలామృతం ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పంపిణీ చేశారు.

## పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య శిబిరం



మాట్లాడుతున్న ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్

కదిరి, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

కదిరి మున్సిపాలిటీలోని స్థానిక ఏరియా ప్రభుత్వ ఆసుపత్రిలో స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ్య కార్మికులకు ఉచిత ఆరోగ్య శిభిరం సోమవారం నిర్వహించారు. కార్యక్రమానికి ఆసుపత్రి సూపరింటెండెంట్ హుస్సేన్ అధ్యక్షత వహించగా ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ పాల్గొన్నారు. ఈ సందర్భంగాకందికుంట మాట్లాడుతూ.. పారిశుద్ధ్య కార్మికులు ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్య పట్ల అప్రమత్తంగా ఉండాలని, పారిశుద్ధ్య సిబ్బందికి ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వారికి అవసరమైన వైద్య పరీక్షలు నిర్వహించి తగిన మందులు ఇవ్వడం కోసమే హెల్త్ క్యాంపు నిర్వహించామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కృష్ణకుమార , సాంబశివ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

## ఈ నెల 24నుంచి డిశెంబర్ వరకు పొలం పిలుస్తోంది :-మండల వ్యవసాయశాఖాదికారి షాదాబ్



వ్యవసాయశాఖాదికారి షాదాబ్

తలుపుల, సెప్టెంబర్23, ప్రభాతవార్త:

ఈనెల 24వ తేదీ నుంచి ప్రతి మంగళవారం బుదవారం వ్యవసాయశాఖ, అనుభందశాఖ ఆద్వర్యంలో డిశెంబర్ ఆఖరి వరకు పొలం పిలుస్తోంది కార్యక్రమం ప్రభుత్వం ఆదేశాల మేరకు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయశాఖాదికారి షాదాబ్ తెలిపారు. మండలోని గ్రామాలలో విడతల వారిగా ప్రతి మంగళ, బుద వారాలలో జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రైతులకు తగు సలహాలు, సూచనలు ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రైతులు పాల్గొనాలన్నారు.

## దీక్ష చేపట్టిన జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి



దీక్ష చేస్తున్న చిలకం మధుసూధన్‌రెడ్డి

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

తిరుమల లడ్డు మహా ప్రసాదంలో గత వైసీపీ ప్రభుత్వంలో జంతువుల కొవ్వు కలవడంతో జనసేన పార్టీ అధ్యక్షులు ఉపముఖ్యంత్రి పవన్ కళ్యాణ్ నిరసనగా 11 రోజులపాటు ప్రాయశ్చిత్త దీక్ష చేపడుతున్న సందర్భంగా, ఆ దీక్షకు మద్దతుగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూధన్‌రెడ్డి పట్టణంలోని కొత్తపేటలో గల శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో పూజా కార్యక్రమాలు నిర్వహించి దీక్షను చేపట్టడం జరిగింది. అనంతరం వారు మీడియాతో మాట్లాడుతూ.. తిరుమల లడ్డులో కల్తీ నెయ్యి కలిపి భక్తుల మనోభావాలు దెబ్బతీశారని ఇటువంటి వారిని ఎవరు కూడా క్షమించకూడదని తెలిపారు. తిరుమల పవిత్రతను అపవిత్రం చేసిన మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి, సుబ్బారెడ్డి, కరుణాకర్‌రెడ్డి, ధర్మారెడ్డిల మీద క్రిమినల్ చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రి నారా చంద్ర బాబునాయుడుకు ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌కు కోరడం జరిగింది.

## సబ్ జైల్‌ను తనిఖీ చేసిన జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి శివ ప్రసాద్



ఖైదీలతో మాట్లాడుతున్న శివ ప్రసాద్

ధర్మవరం రూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

పట్టణంలోని సబ్ జైలును అనంతపురం జిల్లా న్యాయ అధికార సంస్థ కార్యదర్శి శివ ప్రసాద్ యాదవ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఖైదీలతో వారు సమావేశాన్ని నిర్వహించి, జైల్లో ఉన్న వసతులు, సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తదుపరి ఖైదీలకు, మీకు వకీలు ఉన్నారా..? లేదా..? అన్న విషయాలపై ఆరా తీశారు. తదుపరి సబ్ జైల్లో భోజన వసతి ఎలా ఉంది.. ఆరోగ్య విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం చట్టాలపై ఖైదీలకు అవగాహన కల్పించారు. తదుపరి ఖైదీలకు దిశా నిర్దేశం చేసి ఇంకేమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకున్నారు. భవిష్యత్తులో నేరాలు చేయకుండా ఉండాలని తెలిపారు. సత్ప్రవర్తనతో కలిగి ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో న్యాయ వాది రవితోపాటు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.

## క్రీడా పోటీల్లో బ్లూమూన్ విద్యార్థుల ప్రతిభ



విద్యార్థులను అభినందిస్తున్న పాఠశాల సిబ్బంది

కదిరి, సెప్టెంబర్ 24 ప్రభాతవార్త

కదిరి పట్టణంలో ఎస్‌జిఎఫ్ ఆధ్వర్యంలో నిర్వహించిన వివిధ క్రీడా పోటీల్లో బ్లూమూన్ విద్యా సంస్థల విద్యార్థులు నియోజకవర్గ స్థాయికి ఎంపికైనట్లు బ్లూమూన్ విద్యా సంస్థల చైర్మన్ మంచి శివశంకర్, సోమవారం ఓ ప్రకట నలో తెలిపారు. బాలికలు అండర్-14 కబడ్డీ విభా గంలో ఆర్.జోత్స్న, పావణి, అండర్-17 విభాగం షమీరా, పూర్ణిమ, అనుజ, అండం -14 కోకో విభా గంలో హర్షిత, నవ్యత, జోత్స్న, అండర్-17 విభాగంలో డిఎల్‌హెచ్ దీక్షిత రెడ్డి, శ్రీజారెడ్డి, మానసారాయల్, అండర్-14 బ్యాడ్మింటన్ విభా గంలో వర్షారెడ్డి, అండర్-17 విభాగంలో పూర్ణిమ, అండర్-14 200 మీట ర్ల పరుగు పందెంలో జోత్స్న ద్వితీయ స్థానం, అండర్-17లో 200 మీట ర్లలో డిఎల్ దీక్షిత రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచారన్నారు. హై జంప్‌లో హరిహర ప్రథమ స్థానంలో అండర్-14, జావెలిన్‌త్రోలో ప్రథమ స్థానంలో నిలిచినట్లు వారు తెలిపారు.

ఎంపిక కాబడిన విద్యార్థులకు జిల్లా, రాష్ట్ర, జాతీయ అంతర్జాతీయ స్థాయిల్లో రాణించే విధంగా విద్యా సంస్థకు జన్మనిచ్చిన తల్లిదండ్రులకు కదిరి ప్రాంతానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని విద్యా సంస్థల చైర్మన్ శివశంకర్ తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు సురేంద్రరెడ్డి, ఇన్‌చార్జ్ మాధవరెడ్డి, ఉపాధ్యాయులు రామాంజులురెడ్డి, డ్యానియల్, సిబ్బంది పాల్గొన్నారు.

## కూచివారిపల్లిలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

యల్లనూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని కూచివారిపల్లి గ్రామంలో సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తయిన సందర్భంగా ఈ సందర్భంగా ఇంటింటికి తిరిగి కూటమి ప్రభుత్వం వంద రోజుల్లో నెరవేర్చిన హామీలు, అమలు చేస్తున్న పథకాలను వివరించారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు వేణుగోపాల్‌నాయుడు, ఐకెపి ఏపిఎం ముత్యాలప్ప, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో గేదె మృతి



మృతి చెందిన గేదె

పుట్లూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

విద్యుత్‌షాక్‌తో గేదె మృతి చెందిన సంఘటన సోమవారం మండల కేంద్రంలో చోటు చేసుకుంది. పుట్లూరు గ్రామానికి చెందిన కేశవరెడ్డికి చెందిన గేదె ట్రాన్స్‌ఫార్మర్ వద్ద అర్త్ వైరును తాకడంతో విద్యుత్‌షాక్‌కు గురై మృతి చెందింది. గేదె విలువ దాదాపు 50 వేల రూపాయలు వుంటుందని రైతు కేశవరెడ్డి తెలిపారు. ట్రాన్స్‌ఫార్మర్ రోడ్డుపక్కనే వుండడంతో ప్రమాదం జరిగిందన్నారు. పిల్లలు కూడా ట్రాన్స్‌ఫార్మర్ పక్కనే వెళుతుంటారని చుట్టుపక్కల పిల్లలు అక్కడే ఆడుకుంటుంటారని ఇలాగే ఉంచితే పిల్లలు ప్రాణాలు పోయే ప్రమాదం వుందని ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వెంటనే ట్రాన్స్‌కో అధికారులు రోడ్డు పక్కనే వున్న ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించి ప్రాణాలు పోకుండా చూడాలని గ్రామస్తులు కోరుకుంటున్నారు.

## ధర్నా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి



పోస్టర్లను విడుదల చేస్తున్న దృశ్యం

పెద్దపప్పూరు, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ఈ నెల 30వతేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు తలపెట్టిన ధర్నా కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జాతీయ చేతివృత్తుల ఐక్యవేదిక పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, జాతీయ చేనేత ఐక్యవేదిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు నీలూరి రుషింగప్ప పేర్కొన్నారు. సోమవారం మండలంలోని కుమ్మెత గ్రామంలోని చౌడేశ్వరి ఆలయంలో ధర్నాకు సంబంధించి పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేతన్న నేస్తం పథకాన్ని అమలు చేయాలని కోరుతూ తలపెట్టిన ఈ ధర్నా కార్యక్రమంలో చేనేతలు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో శివనారాయణ, రాఘవేంద్ర, రంగనాయకులు, ఆంజనేయులు, కార్మికులు పాల్గొన్నారు.

## ఇది మంచి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం



కరపత్రాలను పంపిణీ చేస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

ఇది మంచి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వమని 30వవార్డు కౌన్సిలర్ మల్లికార్జున పేర్కొన్నారు. సోమవారం పట్టణంలోని 30వవార్డు భగత్‌సింగ్‌నగర్‌లో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఎన్‌డిఎ కూటమి ఏర్పడి వంద రోజుల్లో ఇచ్చిన హామీలు నెరవేర్చామని చెప్పుకుంటూ ప్రజల వద్దకు వెళ్లి వివరించడం జరిగిందన్నారు. ఫించన్ పెంపు, ల్యాండ్‌టైటిలింగ్ యాక్ట్ రద్దు, నిరుద్యోగులకు డిఎస్‌సి నోటిఫికేషన్ విడుదల, పేదలకు ఆకలి తీర్చేందుకు 5 రూపాయలకే అన్న క్యాంటీన్లను ప్రారంభించడం, ప్రతినెలా 1వతేదీన ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు, విజయవాడ వరదబాధితుల సహాయం తదితర వాటిని గురించి వివరిస్తూ ప్రజలకు కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో భగత్‌సింగ్‌నగర్ సచివాలయం సిబ్బంది, టిడిపి కార్యకర్తలు లోకేష్, పవన్, అరవింద్, వివేక్, మహేంద్ర, అభిషేక్, రాజ్‌కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పుష్పాలంకరణలో శ్రీబుగ్గరామలింగేశ్వరుడు



శ్రీబుగ్గరామలింగేశ్వర స్వామిని అలంకరించిన దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

తాడిపత్రి పట్టణ సమీపంలోని పెన్నానది తీరాన వెలసిన శ్రీబుగ్గరామలింగేశ్వరస్వామి సోమవారం ప్రత్యేక పుష్పాలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఉదయం ఆలయ ప్రధాన అర్చకులు శంకరయ్యశర్మ, గిరిశర్మలు పరమేశ్వరునికి పంచామృతాభిషేకాలు నిర్వహించి స్వామివారిని వివిధ రకాల పూలమాలలతో ప్రత్యేక ంగా అలంకరించారు. అదేవిధంగా శ్రీరాజరాజేశ్వరిదేవి అమ్మవారిని అర్చకులు చంద్రశేఖర్‌శర్మ, నందుస్వామి, రామకృష్ణశర్మలు వివిధ రకాల పుష్పాలతో ప్రత్యేకంగా అలంకరించి కుంకుమార్చనలు తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అదేవిధంగా శ్రీసీతారామలక్ష్మణ ఆంజనేయస్వామికి, నవగ్రహాలకు అర్చకులు మహేష్‌శర్మ, రవిశర్మ, గంగాధర్‌శర్మలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పెద్దఎత్తున భక్తులు ఆలయానికి చేరుకుని స్వామివారిని, అమ్మవారిని దర్శించుకున్నారు.

## సిపిఐ కాలనీలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమం



పథకాలను వివరిస్తున్న వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

పట్టణంలోని 12వవార్డు సిపిఐ కాలనీలో ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు మున్సిపల్‌వైస్‌చైర్మన్ అబ్దుల్‌రహీం తెలిపారు. ఈ సందర్భంగా కూటమి పాలన గురించి ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ తలారి అరుణ, వైస్‌చైర్మన్ పల్లె సరస్వతీ, మున్సిపల్ డిఇ, సచివాలయం సిబ్బంది, ఆశావర్కర్లు, అంగన్‌వాడి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## 10 మంది పేకాటరాయుళ్ల అరెస్ట్ - రూ.1.50 లక్షలు స్వాధీనం




అదుపులోకి తీసుకున్న పేకాటరాయుళ్లను చూపుతున్న డిఎస్‌పి, సిఐ

తాడిపత్రిరూరల్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

మండలంలోని పులిపొద్దుటూరు గ్రామ సమీపంలోని పెన్నానది ఒడ్డున పేకాట ఆడుతున్న 10 మందిని సోమవారం అరెస్ట్ చేసినట్లు డిఎస్‌పి రామకృష్ణుడు తెలిపారు. స్థానిక రూరల్‌పోలీసుస్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డిఎస్‌పి మాట్లాడుతూ పులిపొద్దుటూరు గ్రామ సమీపంలో పేకాట ఆడుతున్నారన్న సమాచారం మేరకు సిఐ శివగంగాధర్‌రెడ్డి, సిబ్బంది దాడులు నిర్వహించి పేకాట ఆడుతున్న 10 మందిని అదుపులోకి తీసుకుని వారి వద్ద నుండి 1.50 లక్షల రూపాయలతో పాటు రెండు సెల్‌ఫోన్లు, మూడు మోటర్‌సైకిళ్లను స్వాధీనం చేసుకుని వారిపై కేసు నమోదు చేసినట్లు డిఎస్‌పి తెలిపారు.

## వంద రోజుల్లోనే ప్రజలకు సంక్షేమ పథకాలు - కౌన్సిలర్ పిన్నేపల్లి రసూల్‌బీ



పథకాల గురించి వివరిస్తున్న దృశ్యం

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

కూటమి ప్రభుత్వం ఏర్పడి వంద రోజుల్లోనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రజలకు సంక్షేమ పథకాలను అందిస్తున్నామని 24వవార్డు కౌన్సిలర్ పిన్నేపల్లి రసూల్‌బీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే జె.సి అశ్మిత్‌రెడ్డి, మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి ఆదేశాల మేరకు సోమవారం పట్టణంలోని 24వవార్డు వడ్లపాలెంలో ఇది మంచి ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సహకారంతో రాష్ట్రాన్ని సంక్షేమబాట పట్టిస్తున్న ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు దక్కుతుందన్నారు. ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగ యువతకు అండగా డిఎస్‌పి నోటిఫికేషన్, ఫించన్ల పెంపు, పేదలకు కడుపునింపేందుకు ఐదు రూపాయలకే అన్న క్యాంటీన్ల ఏర్పాటు, తదితర పథకాలను అమలు చేయడం జరిగిందని తెలియచేస్తూ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాల కరపత్రాలను ప్రజలకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సచివాలయం అడ్మిన్ శ్రీనివాసులు, వెల్ఫేర్ సెక్రటరీ ఉమాదేవి, వార్డు ఎడ్యుకేషన్ సెక్రటరీ రాజశేఖర్, వార్డు ప్లానింగ్ సెక్రటరీ సతీష్‌కుమార్‌రెడ్డి, వార్డు ఎమినిటి సెక్రటరీ సాయికిరణ్, వార్డు మహిళా సందర్శన కార్యదర్శి వద్ది అపర్ణ, వార్డు ఆరోగ్యకార్యదర్శి ఈశ్వరమ్మ, వార్డు రెవెన్యూ సెక్రటరీ ప్రశాంత్, వార్డు బూత్ లెవల్ ఇన్‌చార్జ్ రామకృష్ణ, పిన్నేపల్లి యూనస్, తదితరులు పాల్గొన్నారు.

## నిరసన కార్యక్రమానికి పిలుపునిచ్చిన జైశ్రీరామ్ భక్తమండలి

తాడిపత్రిటౌన్, సెప్టెంబర్ 23 ప్రభాతవార్త

తిరుమల లడ్డు ప్రసాదాన్ని అపవిత్రం చేసిన దుండగులను ఉరి తీయాలని పేర్కొంటూ పట్టణంలో మంగళవారం నిరసన కార్యక్రమానికి జైశ్రీరామ్ భక్తమండలి పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోట్లాది మంది హిందువుల ఆరాధ్యదైవమైన కలియుగ దైవం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి లడ్డు ప్రసాదంలో జంతువుల కొవ్వు పదార్థాన్ని వాటినట్లు నివేదికలు రావడం అత్యంతదారుణమైన విషయమన్నారు. ఇది ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది హిందువుల మనోభావాలను అవమానించడమేనన్నారు. ఈ దారుణానికి ఎవరు దోషులో న్యాయ విచారణ ద్వారా నిర్ధారించి వెంటనే ఉరితీయాలని డిమాండ్ చేస్తూ నిరసన కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందన్నారు. నిరసన కార్యక్రమంలో పాల్గొనే వారు పట్టంలోని గాంధీసర్కిల్‌కు ఉదయం 11 గంటలకు హాజరు కావాలని వారు తెలియచేశారు.

